నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026



## అణుశక్తి – విద్య కలయికకు ప్రతీకగా
# 57వ వార్షికోత్సవం

**అశ్వాపురం, ఫిబ్రవరి 19 (నినాదం):**

అశ్వాపురం మండలం, మణుగూరు భారాజల కర్మాగారం పరిధిలోని అశ్వాపురం గౌతమి నగర్ కాలనీలో అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ 57వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మణుగూరు భారాజల కర్మాగారం జీఎం జి శ్రీనివాస్ ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణుశక్తి రంగంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమని పేర్కొన్నారు. అటామిక్ ఎనర్జీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు కేవలం విద్యనే కాకుండా శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, దేశభక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నాయని అభినందించారు...జీఎం జి. శ్రీనివాస్ మాట్లాడుతూ మణుగూరు భారాజల కర్మాగారం దేశ అణుశక్తి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. భారాజల ఉత్పత్తి దేశ అణు విద్యుత్ కేంద్రాలకు అత్యంత అవసరమని, ఈ కర్మాగారం ద్వారా దేశ శక్తి భద్రతకు బలమైన పునాది ఏర్పడిందని పేర్కొన్నారు. కర్మాగారం పరిధిలో ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు (ఏఈఈ ఎస్ )ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు.

## సమస్యల పరిష్కారమే ఎజెండాగా
# ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం

### విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి.. పాలక పక్షాలు కార్పొరేట్ శక్తులకు విద్యా వ్యవస్థను అప్పగించే కుట్ర
### రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పు రావాలి: సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల పల్లి శ్రీనివాసరావు

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం) :**

సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని, రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పు రావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తక్కల పల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని లేక పోవడం శోచనీయమని అన్నారు. గురువారం ఏఐఎస్ఎఫ్ జెండాను తక్కల పల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. పూర్వ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి శివ రామ కృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అమరవీరుల స్థూపం వద్ద భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అఖిల భారత విద్యార్థి సమఖ్య (ఏఐఎస్ఎఫ్) రెండవ రోజు డెలిగేట్ల సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తక్కల పల్లి శ్రీనివాస్ రావు, విశిష్ట అతిథులుగా జాతీయ కార్యదర్శి దినేష్ రంగ రాజ్, పూర్వ ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటుకెల రామకృష్ణ, రఘురాం, గ్యార నరేష్ రెహమాన్, నాగ జ్యోతి, గ్యార క్రాంతి, లెనిన్, రాజు, ప్రవీణ్, బరిగల వెంకన్న, ఏఐటియుసి రైతు సంఘం రాష్ట్ర నాయకులు యూసుఫ్, బాలరాజు, భూమయ్య, మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి జ్యోతి లు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన




వామపక్ష, అభ్యుదయ వాద జాతీయ, రాష్ట్ర, జిల్లా అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. నివేదికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ నివేదికను చదివి వినిపించారు. రెండవ రోజు సభను ఉద్దేశించి ముఖ్య అతిథి తక్కల పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలక పక్షాలు కార్పొరేట్ శక్తులకు విద్యా వ్యవస్థను అప్పగించే కుట్ర చేస్తుందన్నారు. విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ మద్దతు ఇచ్చినప్పటికీ పార్టీ విధానం ఏదైనా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం విద్యార్థుల పక్షాన, విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో విద్యారంగాన్ని కాషాయికరణ జరగకుండా, విద్యా వ్యాపారం కాకుండా పోరాటాలు చేసింది ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. ఒక ప్రక్క మాతృభాషలో విద్యాబోధన కావాలని పోరాటం చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం సంస్కృత భాష పై పాటలు చెప్పాలని చూస్తుందని, దీన్ని అరికట్టాల్సిన ఆవశ్యకత విద్యార్థి సంఘాలుగా మన పైన ఎంతో బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి దినేష్ శివలింగ రాజన్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ప్రపంచీకరణలో భాగంగా అమెరికా ప్రపంచ దేశాల సహజ వనరులను దోచుకోనె ప్రయత్నం చేస్తుందన్నాను. ఈ ప్రయత్నంలో భాగంగా వెనిజులా క్యూబా ఐరోపా దేశాలపై యుద్ధానికి కాలు దువ్వుతుందన్నారు. యూపీఏ ఒకటి అధికారంలో అండగా కమ్యూనిస్టు పార్టీలు పట్టు బట్టి దేశ భద్రత ఆహార భద్రత చట్టం తీసుకువస్తే, నేటి మోడీ ప్రభుత్వం వి జి రాం జి చట్టం పేరుతో ఆహార భద్రత లేకుండా చేస్తుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి విద్యా వ్యవస్థలపై కన్నేసి, నూతన విద్యా విధానం పాలసి తీసుకువస్తూ, మను ధర్మాన్ని దేశ ప్రజలపై రుద్దేలా ప్రణాళికలు చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య పేరుతో, నీట్, క్యూట్ లను ప్రవేశ పెట్టి విద్యార్థుల మనో ధైర్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు. తమిళ నాడు లో నీట్ పరీక్షల లో ర్యాంకులు రాక ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేసారు. అనంతరం సౌహార్ద సందేశాన్ని ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, ఎం డి ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి, సిపిఐ నాయకులు రాజేశ్వర్, రాజు రెడ్డి, రాజన్న, స్వరూప రాణి, గంగామణి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్, జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, కార్తీక్, కోశాధికారి అనూష, నాయకులు హాసిని, కిషోర్, నిఖిల్, గౌతం, దిలీప్, ప్రవీణ్, సోను రాజ్, ఆకాష్, కృతిక్ పాల్గొన్నారు.



# నేడు గద్వాలలో జిల్లా స్థాయి జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19( నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ నెల 20న (శుక్రవారం) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్. శ్రీ చరణ్ దీప్ గురువారం తెలిపారు.

**ముఖ్య వివరాలు:**

వేదిక: గద్వాల కలెక్టరేట్‌లోని ఐ.డి.ఓ.సి. (ఎఫ్–30/1) సమావేశ మందిరం.
సమయం: ఉదయం 11:00 గంటలకు.
అర్హత: 18 నుండి 35 ఏళ్ల వయస్సు ఉండి, ఎస్ఎస్సి/ఇంటర్/డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు.
పాల్గొనే కంపెనీలు: పుష్కల్ ఆగ్రోటెక్, కాసం ఫ్యాషన్స్, పి.ఎం.కె.కె., ఉన్నతి ఫౌండేషన్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్.
పని ప్రదేశం: ఎంపికైన వారికి శిక్షణ అనంతరం గద్వాల, ఐజ, కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు.
అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సంపూర్ణత అభియాన్‌లో వంద శాతం లక్ష్యాలను సాధించాలి

### అస్పిరేషనల్ ప్రోగ్రామ్ సెంట్రల్ ప్రబారి ఆఫీసర్ మనసా గంగోత్రి

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19(నినాదం)**

సంపూర్ణత అభియాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అస్పిరేషనల్ ప్రోగ్రాం సెంట్రల్ ప్రభారీ ఆఫీసర్ మానస గంగోత్రి కాట అన్నారు. నీతి అయోగ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ ప్రోగ్రాం కు గట్టు మండలం ఎంపికైన నేపథ్యంలో గురువారం ప్రోగ్రాం సెంట్రల్ ప్రబారి ఆఫీసర్ మానస గంగోత్రి కాట జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. గట్టు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం సమావేశపు మందిరంలో పలువురు జిల్లా, బ్లాక్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రోగ్రామ్ సెంట్రల్ ప్రబారి అధికారి మానస గంగోత్రి కాట మాట్లాడుతూ ప్రోగ్రాంలో భాగంగా సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం జనవరి 28న ప్రారంభించడం జరిగిందని ఏప్రిల్ 14 వరకు కొనసాగుతుందన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడమే కాక ప్రోగ్రామ్ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేలా ముందుకెళ్లాలన్నారు. అక్షరాస్యతపరంగా వెనుకబడ్డ గట్టు మండలంలో విద్యారంగంలో ప్రగతి సాధించడమే కాక మిగిలిన అన్ని రంగాల్లో పురోగతి సాధించడమే ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రుణాలను ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం విజయవంతం చేసేందుకు మరో సమావేశం నిర్వహించేనాటికి 100% లక్ష్యాలను సాధించేందుకు సంబంధించిన శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ గతేడాది ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో చూపిన ప్రతిభకు జాతీయ స్థాయిలో ఐదు, దక్షిణ భారతదేశ స్థాయిలో రెండో స్థానం సాధించినట్లు చెప్పారు. ఈ ప్రతిభకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.కోటి నిధులు సాధించడమే కాక రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రశంసలు అందుకున్నట్లు పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ 2.0 లో కూడా నిర్దేశించిన అంశాల్లో 100% లక్ష్యాలను సాధించేలా సంబంధిత అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో ఉన్న 39 అంశాల్లో ప్రధానంగా విద్య, పౌష్టికాహారం, వ్యవసాయం, ఆరోగ్యం, పశువైద్యం, తదితర విషయాల్లో పూర్తిస్థాయిలో ప్రగతి సాధించాల్సి ఉందన్నారు. అనంతరం సంపూర్ణత అభియాన్ 2.0 కు సంబంధించిన గోడపత్రికలను అధికారులు విడుదల చేశారు. అలాగే జేఈఈ మెయిన్స్ కు అర్హత సాధించిన ఇంటర్ గురుకుల విద్యార్థులను సన్మానించారు. అంతకుముందు సెంట్రల్ ప్రబారి ఆఫీసర్ మానస గంగోత్రి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఆలూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పలు తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరు, ఫలితాలు, మధ్యాహ్న భోజనం మెనూ, తదితర విషయాలపై మాట్లాడారు. పలువురు విద్యార్థులతో పాఠాలు చదివించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణలోని మరుగుదొడ్లను పరిశీలించి, అదనపు మరుగుదొడ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పెంచికలపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు అందజేసే పౌష్టికాహారంను తనిఖీ చేశారు. చిన్నారుల బరువు, ఎత్తు ప్రతినెల క్రమం తప్పకుండా కొలిచి నిర్దేశిత యాప్ లో, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులో వివరాలను నమోదు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇంటికి ఇచ్చే గుడ్లు సకాలంలో అందజేయాలని, ఇంటి వద్ద సరైన పౌష్టికాహారం తీసుకునేలా గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. గట్టు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 100% ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు. చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు తిరిగి చదువుకునేలా కృషి చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. గట్టు జడ్పిహెచ్ఎస్ లో భవిష్య భారత్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన బాలికల మరుగుదొడ్లను ప్రారంభించారు. సేవా సంస్థ పంపిణీ చేసిన సైకిళ్లను పరిశీలించారు. శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 13 ల్యాప్టాప్స్ అందజేశారు. చివరగా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ సెంట్రల్ ప్రబారి అధికారి మానస గంగోత్రి గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి , డిడబ్ల్యుఓ సునంద, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, పంచాయతీరాజ్ డిఇ లక్ష్మణ్, గట్టు మండల తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల మండల అధికారులు, ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం ఫిబ్రవరి 19 (నినాదం):**

అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న – ధనలక్ష్మి దంపతుల కుమారుడు సంజయ్ కుమార్ నిశ్చితార్థ వేడుకలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి ,మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, నాయకులు ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, కుంజా భాస్కర్, శ్రీను, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్,కోలా శశికాంత్, జెట్టి సాంబయ్య,సంజు సాయి, తదితరులు పాల్గొన్నారు.



## పలు పాఠశాలలను
# పరిశీలించిన ఎంపీడీవో

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 ( నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయం, ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, భవిత కేంద్రాన్ని, ఎయిర్ గట్ల మండల ప్రత్యేక అధికారి శివకృష్ణ, ఎంఈఓ, ఈ డబ్ల్యు ఐ డి సి ఏ, అధికారులు సందర్శించి గురువారం పరిశీలించారు. పలు విద్యా కేంద్రాల్లో విద్యార్థులకు అందించే పౌష్టికాహారాన్ని, స్టోర్ రూమ్ లో, విద్యార్థుల తరగతి గదులను, మూత్రశాలల,మరుగుదొడ్ల గదులను క్షుణంగా పరిశీలించారు. విద్యా బోధనలో, విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రభుత్వ నిబంధనలకు స్వచ్ఛమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో ఆయా విద్యాలయాల ప్రిన్సిపల్ లకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల పట్ల విద్యా బోధనలో రాణించేలా తీర్చిదిద్దాలని, ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో శివకృష్ణ సూచించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు, పాల్గొన్నారు.

## అత్యవసర వేళ అండగా
# ఉచిత అంబులెన్స్ సేవ

### అశ్వాపురం-మణుగూరు ప్రజలకు మహత్తర కానుక

**అశ్వాపురం,ఫిబ్రవరి 19 (నినాదం)**



మండల పరిధిలోని నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవ ప్రారంభం.. అశ్వాపురం గ్రామానికి చెందిన నల్లగట్ల సత్యప్రకాష్ లయన్స్ క్లబ్ స్టార్స్ అధ్యక్షుడు, మణుగూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్.. ఆయన తండ్రి నల్లగట్ల వీరయ్య జ్ఞాపకార్థంగా ఈ సేవను ప్రారంభిస్తున్నారు.పేద ప్రజలకు అత్యవసర సమయంలో వైద్యసహాయం అందించాలనే లక్ష్యంతో ఈ అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ సేవ ద్వారా అశ్వాపురం మరియు మణుగూరు మండలాల్లో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం లభించనుంది.సమాజానికి ఎంతో ఉపయోగకరమైన ఈ సేవను ప్రారంభిస్తున్న నల్లగట్ల సత్యప్రకాష్‌కు అశ్వాపురం మండల ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ట్రస్ట్ కోరుతోంది.

# బిజెపి కౌన్సిలర్ ను సన్మానించిన చిన్ననాటి మిత్రులు

**అమరచింత, ఫిబ్రవరి 19, (నినాదం)..**

ఇటీవల జరిగిన అమరచింత మునిసిపాలిటీ ఎన్నికల్లో 8,వ వార్డు నుండి కౌన్సిలర్ గా ఎన్నికైన మేర్వ రాజును గురువారం నాటి మిత్రులు ఆయన నివాసంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నారాయణపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న రాజు ఎనిమిదవ వార్డు నుండి భారీ మెజారిటీతో గెలవడం పట్ల మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు వెంకటయ్య, కలాం పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఎం రాజు భారతీయ జనతా పార్టీలో కరుడుగట్టిన నాయకునిగా ఎదిగారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఒక నిజాయితీ గల కార్యకర్తగా ఉంటూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగారని ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని మిత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో పరిశుభ్రత, శ్రమదానం

**ఆర్మూర్, ఫిబ్రవరి 19 ( నినాదం)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం తిమ్మాపూర్ గ్రామంలో గురువారం మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్, ఉప సర్పంచ్ తుపాకుల సదానంద గౌడ్, వార్డు సభ్యులు, కార్యదర్శి మైపాల్, కారోబార్ సుదర్శన్లు విద్యార్థులు చేపట్టిన జాతీయ సేవా పథకంలో అన్ని విధాలుగా వారితోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టి నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామంలో మూడవరోజు డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ పెద్దన్న, అధ్యాపక బృందం జాతీయ సేవా పథకంలో భాగంగా గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్, శ్రమదానం కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో, గ్రామంలోని పలు వీధుల్లో చెత్తాచెదారం, రోడ్ల శుభ్రత, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని జాతీయ



సేవా పథకం వాలంటీర్లు( విద్యార్థులు) నిర్వహించారు. అనంతరం గ్రామంలో జరిగిన చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



## ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో
# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం)**

పట్టణంలోని బతుకమ్మ చౌరస్తా ఏ వన్ మటన్ షాప్ వద్ద ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం పట్టణ అధ్యక్షుడు జమాల్పురి పండరినాథ్ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. శివాజీ హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిజమైన హిందువుగా తన జీవితాన్ని ప్రాణార్పణం చేశారని అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జమాల్పురి రవీందర్ ,జాయింట్ సెక్రెటరీ రఘుమోహన్, లీగల్ అడ్వైజర్ రమేశ్,సురేష్ కార్యవర్గ సభ్యులు విజయ్, మహేష్, రాజేష్, సరదీప్ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో
# 7 రోజుల జైలు శిక్ష

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం)**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురికి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గోపు రజిత ఏడు రోజుల జైలు శిక్ష 2500 రూపాయల జరిమానా విధించారు.ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వాహనదారులు హెల్మెట్ ధరించాలని సురక్షిత మార్గమే ప్రతి ఒక్కరి లక్ష్యమని అన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# సీఎం కప్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు కాకతీయ విద్యార్థిని

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం)**



నిజామాబాద్ కాకతీయ విద్య సంస్థ కు చెందిన సి.హెచ్.శ్రీజ సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ఎంపికైనట్లు విద్యాసంస్థల డైరెక్టర్ రజినీకాంత్, తేజస్విని, ప్రిన్సిపాల్ నటరాజ్ తెలిపారు. ఈ నెల 20 నుండి 24 వరకు హైదరాబాద్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీజకు విద్యాసంస్థల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ శ్రీలత,వాలీబాల్ కోచ్ సూరజ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026


## బొల్లోనిపల్లిలో అన్నదమ్ముల భూ వివాదం
### -రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయిన పరిస్థితి



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం);**
అన్నదమ్ముల మధ్య కొనసాగుతున్న భూ వివాదం కారణంగా రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కొమురయ్య, గట్టయ్య అనే ఇద్దరు అన్నదమ్ముల మధ్య భూ వివాదం కొంతకాలంగా కొనసాగుతోంది. పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు జరిగినప్పటికీ పరిష్కారం కాలేదు. పోలీస్ స్టేషన్‌లో సైతం ఒకరిపై ఒకరు పలు మార్లు ఫిర్యాదులు చేసుకున్నట్లు సమాచారం. ఇటీవల అన్న కొమురయ్య తన బావి వద్ద బొల్లోనిపల్లిగట్లనర్సింగాపూర్ వెళ్లే రహదారిపై పైప్‌లైన్ ఏర్పాటు కోసం కాలువ తవ్వించాడు. జేసీబీతో పనులు కొనసాగుతున్న సమయంలో పక్కనే ఉన్న తమ్ముడు గట్టయ్య పైప్‌లైన్ దెబ్బతిన్నదని పేర్కొంటూ పనులను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో వివాదం మరింత ముదిరి, పెద్దమనుషుల సమక్షంలో సమస్యను తేల్చుకునే వరకు రోడ్డు రాకపోకలు నిలిచే పరిస్థితి నెలకొంది. రహదారిపై తవ్విన గుంత కారణంగా రెండు గ్రామాల మధ్య రవాణా పూర్తిగా స్థంభించింది. దీంతో స్థానికులు, ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలు లేక అవస్థలు పడుతున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## 50 పడకల ఆసుపత్రిగా ఆప్డ్‌కు ప్రతిపాధనలు
### -జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. రాజశేఖర్

**పాలేరు ఫిబ్రవరి 19( నినాదం):**
స్థానిక 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా ఆఫ్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం ప్రతిపాధనలు కోరినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం కేంద్రం లోని సీహెచ్సీ ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను కలియ తిరిగి పరిశీలిం చారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకర్ల తో ఆయన మాట్లాడారు.నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ ను అప్గ్రేడ్ చేసేందుకు,రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం వివరాలు కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అఫ్ గ్రేడ్ కు సంబంధించిన వివరాలను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా రోగుల సంఖ్య కలిగిన నేలకొండపల్లి సీహెచ్సీ ని 50 పడకల ఆసుపత్రిగా చేయాల్సిన అవసరం ఉందని తాము కూడ రిఫర్ చేసినట్లు పేర్కోన్నారు. దీని వలన వైద్యులు, సిబ్బంది, బడ్జెట్ అన్ని పెరుగుతాయని అన్నారు. దీంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. శస్త్ర చికిత్సలు, ప్రసవాల సంఖ్య ను పెంచాలని సూచించారు. ఇందుకు అవసరమైన మెటిరియల్ ను కొనుగోలు చేసేందుకు రూ.15 లక్షలతో అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు.ప్రజలు ప్రభుత్వ హస్పిటల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.మంగళ తదితరులు పాల్గొన్నారు.

### పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో
## చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు



**మునుగోడు, ఫిబ్రవరి 19 (నినాదం):**
మునుగోడు మండల కేంద్రంలోని, అంబేద్కర్ చౌరస్తాలో, చత్రపతి శివాజీ 396 వ జయంతి వేడుకలు బిజెపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు జానయ్య. టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి జై ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేసి మహారాజ్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జానయ్య మాట్లాడుతూ, సనాతన ధర్మం కోసం ధైర్యంగా ఖడ్గం వ్యక్తిన వీరుడు ,స్వరాజ్య స్వప్నానికి ప్రాణం పోసిన యోధుడు, అని కొనియాడారు. సింహాసనం పై కూర్చున్న రాజు మాత్రమే కాదు, ప్రజల హృదయాలలో రాజమేలిన మహా నాయకుడని ఆయన అన్నారు. అన్యాయానికి ఎదురు నిలిచి ఆత్మగౌరవం మాతృభూమి కోసం అంకితమైన జీవితం, తరతరాలకు స్ఫూర్తినిచ్చే అమర చరిత్ర వీరత్వానికి చిరునామా, నాయకత్వానికి నిర్వచనం స్వరాజ్యానికి ప్రాణ ప్రతిష్ట జయ జయ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన 369వ జయంతి కార్యక్రమాలు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పార్టీ సీనియర్ నాయకులు, మండల కమిటీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తాగు నీటి సరఫరానే ధ్యేయం
### - కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ



**మల్హర్, ఫిబ్రవరి 19 (నినాదం):**
మల్హర్ మండలం కొయ్యూర్ గ్రామం లో ప్రజలకు త్రాగు నీటి సరఫరా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ తెలియజేశారు. గురువారం కొయ్యూరు గ్రామంలో భగిరథ స్పెషల్ డ్రైవ్ లో బాగంగా గ్రామంలోని రెండో వార్డులో మిషన్ భగీరథ పైపులైన్, సైడ్ డ్రైన్ నాలీ పనులు మరమ్మతులు చేపట్టగా అట్టి పనులను సర్పంచ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, భగిరథ ఏఈ అలేఖ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ దేవేందర్, మాజీ సర్పంచ్ లింగమూర్తి, వార్డు సభ్యులు ఎడ్ల మధుసూదన్, ఎడ్ల పెద్ద నారయణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్ష పంటల అభివృద్ధికి తొలి అడుగు
### -రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి



**కల్వకుర్తి,ఫిబ్రవరి 19 (నినాదం) :** వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు మెరుగైన లాభాలు అందుతాయనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి అన్నారు. గురువారం రైతు కమిషన్ బృందం నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని వంగూర్ మండలంలోని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి నేతృత్వంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేల నాణ్యత ఆధారంగా ఎరువుల వినియోగ విధానం, సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించి,మినీ కిట్ల పంపిణీ, భూసార పరీక్షలకు సంబంధించిన పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతుల ఉద్దేశించి రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ పంటల అభివృద్ధి, అధిక దిగుబడుల సాధనలో మట్టి పరీక్ష అత్యంత కీలకమని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. రైతులు పంటలు విత్తే ముందు తప్పనిసరిగా తమ భూముల మట్టి పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు. మట్టి పరీక్ష ద్వారా భూమిలో ఉన్న పోషక పదార్థాల స్థాయి, పీహెచ్ విలువ, సేంద్రియ పదార్థాల శాతం వంటి కీలక వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమాచారం ఆధారంగా సరైన ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ మరియు తగిన పంటల ఎంపిక చేయడం సులభమవుతుందని అవసరానికి మించి ఎరువులు వేయడం వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలగడంతో పాటు భూమి సారంపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన హెచ్చ రించారు. మట్టి పరీక్ష ద్వారా అవసరమైన ఎరువులనే వినియోగించడం సాధ్యమవుతుందని, దీనివల్ల ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని పెంచేం దుకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిం చడం అవసరమని, అందులో మట్టి పరీక్ష కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు ప్రభుత్వ వ్యవసాయ విభాగం ద్వారా అందుబాటులో ఉన్న మట్టి పరీక్ష సేవలను వినియోగించుకోవాలని, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఖర్చులను తగ్గించి, స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించా లని చైర్మన్ కోదండరామిరెడ్డి పిలుపునిచ్చారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లా డుతూ దేశ వ్యవసాయ రంగ అభివృద్ధిలో తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని , దూరదృష్టితోనే హరిత విప్లవానికి బలమైన పునాదులు పడినట్లు తెలిపారు. నేడు దేశంలో రెండు సంవత్సరాలకు సరిపడే ఆహార ధాన్యాల నిల్వలు ఉండటం ఆయన చేపట్టిన విధా నాల ఫలితమేనని అన్నారు.ఆధునిక వ్యవసాయ సాంకేతికతను ప్రోత్సహించడం, భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ముఖ్యంగా శ్రీశైలం డ్యాం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వంటి ప్రాజెక్టుల నిర్మాణం వ్యవసాయ రంగానికి బలాన్ని ఇచ్చాయని వివరించారు. అదేవిధంగా వ్యవసాయ పరిశోధనా సంస్థల స్థాపన ద్వారా రైతులకు శాస్త్రీయ పద్ధతులను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు.ఇదే తరహాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాలతో పాటు, గత పది సంవత్సరాలుగా రైతులకు అందని వ్యవసాయ పనిముట్లను మళ్లీ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీ సమర్థవంతంగా చేపడుతూ రైతులకు వ్యవసాయం లవ సాటిగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతంలో ముఖ్యమంత్రి స్వగ్రామంలో రైతు కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్ష కార్యక్రమాలను చేపట్టడం ఆయన ప్రత్యేకంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రసాయన ఎరువులను అధికంగా వాడడం వల్ల, కేవలం పంట దిగుబడి తగ్గిపోతుందని మాత్రమే కాదు, పెట్టుబడులు ఎక్కువగా ఖర్చువుతాయని, అలాగే మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం కలగవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల మేరకు ఎరువు లను పంటలకు వినియోగించుకోవాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్షలతో వ్యవసాయ రంగంలో మార్పులు వస్తాయని, రైతులకు లాభంతో పంటల సాగు జరుగుతుందన్నారు.

## రైతులకు ఈ వారమే కీలకం..



**మిర్యాలగూడ ఫిబ్రవరి 19 (నినాదం ):**
సాగు రైతులకు ఈ వారమే కీలకమని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వ్యవసాయ శాఖ జేడీ , నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే యూరియా సమస్యలపై జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా సంప్రదించి నియోజకవర్గ పరిధిలో అవసరమయ్యే యూరియా వారం రోజుల్లో అందుబాటులో తెస్తామని హామీ ఇచ్చారన్నారు.రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా స్టాక్ సొసైటీలలో ఏర్పాటు చేయాలని సూచించారు.యూరియా అవసరమున్నరైతులు ఆన్లైన్ లో యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**చింతపల్లి ,ఫిబ్రవరి 19 ( నినాదం) :**
హైందవ స్వరాజ్య స్ఫూర్తిదాయకుడు, గెరిల్లా యుద్ధ నిపుణుడు ,మొఘల్ సామ్రాజ్య పతనానికి కారకుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండల భజరంగ్ దళ్ కన్వీనర్ సోమరాజు ప్రదీప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్, నాయకులు శివర్ల రమేష్, వెన్నం శేఖర్, బొడ్డు మహేష్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కుకడపు రామకృష్ణ, పున్న భీమేష్,కృష్ణ, సతీష్,నాల్లా శివ కుమార్,గజ్జెఅభినవ్,ఆంజనేయులు, కంచకట్ల వినోద్, శ్రీకాంత్, ఆగిరు రవి, వీకే శ్రీను, అగిరి నరేందర్, కిషోర్, విరమళ్ళ యాదయ్య, గుండ్లపల్లి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి వృత్తి పట్ల అంకితభావం ఉండాలి



**చింతపల్లి, ఫిబ్రవరి 19 ( నినాదం)** ప్రతి ఉద్యోగి తన వృత్తి పట్ల అంకితభావం కలిగి ఉన్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని దేవరకొండ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ విజయకుమారి అన్నారు.దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాద, ఓపిక, సహనం, తో పాటు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న వారిని సంస్థ గుర్తిస్తుందని అన్నారు. డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల సమిష్టి కృషితోనే డిపో అభివృద్ధి సాధించగలమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ ఫోర్డ్ మెంబర్స్ పాపరాజు, సమద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షకుడు శివాజీ మహారాజ్



**చేవెళ్ల ఫిబ్రవరి 19 (నినాదం):-**
హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని దామరగిద్ద మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్త, రామన్నగూడ మాజీ సర్పంచ్ నడిమొల్ల శంకర్ అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద గేట్ సమీపంలో వివిధ పార్టీల నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో మహావీరుడు, సమర్థవంతమైన పాలకుడు అని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన శివాజీ ధైర్యం, తెలివితేటలు, వ్యూహాత్మక నైపుణ్యం కలిగిన నాయకుడని తెలిపారు. మహిళల పట్ల గౌరవం చూపిన మహానుభావుడిగా ఆయనను ప్రజలు ఎప్పటికీ స్మరించుకుంటారని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్యాగరి అనిల్, ప్రభాకర్,మల్లేష్, వెంకటేష్, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## చేవెళ్లలో ఇద్దరు మహిళలు అదృశ్యం



**చేవెళ్ల ఫిబ్రవరి 19 (నినాదం):-**
ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ పట్టణానికి చెందిన ఆలంపల్లి కవిత భర్త ఆలంపల్లి సత్యనారాయణ (30) ఆలంపల్లి స్వాతి భర్త ఆలంపల్లి ప్రశాంత్ లు తన పిల్లలు నాని (6)కుట్టి (3)లతో ఈనెల 14న సాయంత్రం ఇంటిసభ్యులకు చెప్పకుండా పిల్లలను తీసుకుని వెళ్లిపోయారు. తిరిగి ఇంటికి రాకపోవటంతో కుటుంబసభ్యులు బంధువుల వద్ద ఆరాతీశారు. అయినా ఆచూకి లేకపోవటంతో ఈ నెల17న కనిపించడం లేదంటూ చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కవిత భర్త ఫిర్యాదు వివరాల ప్రకారం.. చేవెళ్ల పట్టణకేంద్రంలో పండ్లు, పూల వ్యాపారం నిర్వహిస్తున్న కవిత ఈ నెల 14వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో తన భార్య కవిత, తన తమ్ముడు ప్రశాంత్ భార్య స్వాతి తన ఇద్దరు పిల్లలను తీసుకుని అదృశ్యమయ్యారని తెలిపారు. ఆ తర్వాత ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో పాటు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల వద్ద అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదని కవిత భర్త సత్యనారాయణ పేర్కొన్నారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు మహిళ మిస్సింగ్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి :
### ఎమ్మార్వో హిమబిందు



**కోదాడ, ఫిబ్రవరి 19(నినాదం);**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భూభారతి పోర్టల్‌లో భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎమ్మార్వో హిమబిందు తెలిపారు.గురువారం నిర్వహించిన సమావేశంలో ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్‌పుస్తకం,ఆధార్‌కు లింక్ అయిన మొబైల్‌తో క్లస్టర్ ఏఈవోలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు.ఈనెల 28 వరకు మాత్రమే గడువు ఉండడంతో గ్రామాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో ఏవో అందే సతీష్,ఎంపీడీవో హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్‌ను సన్మానించిన ఐఎంఏ బృందం



**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం) :**
జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ ను జమ్మికుంట హుజురాబాద్ బ్రాంచ్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కనవేన తిరుపతి స్వర్ణలత దంపతులు ఘనంగా సన్మానించారు. సురక్ష ఆసుపత్రి యజమాని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి తోపాటు సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లు ఉడుగుల సురేష్, డాక్టర్ కిషోర్ కామిశెట్టి, డాక్టర్ ముషం సురేష్ లు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా తనపై అభిమానంతో తనను సత్కరించి సన్మానించిన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఒక యువ నాయకుడికి పట్టం కట్టారని పట్టణ ప్రజల ఆకాంక్షను గుర్తించి మెరుగైన ప్రజా పాలన అందించాలని కోరారు. ఇప్పుడు నీకు పట్టణ అభివృద్ధిలో భాగంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తప్పకుండా మా సేవలను వినియోగించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో లంకెలపల్లి శరత్ కందాల రాం యంసాని సురేష్ పోరండ్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీకి నివాళులు



**కోహెడ, ఫిబ్రవరి 19 (నినాదం) :**
కోహెడ మండల వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, అరెపల్లి గ్రామంలో అరే కుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కార్యక్రమం జరిగింది. సంఘం అధ్యక్షుడు తిప్పరపు సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిట్యాల బాబురాజు, ఉప సర్పంచ్ నర్సింహరావు హాజరై శివాజీ సేవలను కొనియాడారు. ఈ సందర్భం గా ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, తెలంగాణ
20 ఫిబ్రవరి 2026


## కాళ్లు మొక్కిన ఓటెయ్యని ఓటర్లు..?

### గెలుపు కోసం లక్షల్లో అప్పులు..

### అప్పులు ఎలా తీర్చాలో తల పట్టుకుంటున్న ఓడిన అభ్యర్థులు

### ఓడిన అభ్యర్థుల విచిత్ర పరిస్థితి

**దుబ్బాక ఫిబ్రవరి 19 (నినాదం):** ఓటుకు నోట్లు, కాళ్లు ఏళ్లు పట్టి మొక్కిన కనికరించని ఓటర్లు. ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన, ఓడిన అభ్యర్థులను అప్పులు వెంటాడుతున్నాయి. దుబ్బాక మున్సిపాల్టీలో 20 వార్డులకు 105 మంది పోటీ చేశారు. ఇందులో బిఆర్ఎస్ నుంచి 11 మంది, కాంగ్రెస్ 4, బీజేపీ 2, ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఒక్కరు, స్వసంత్ర అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు. 85 మంది ఓడిపోయారు. పోటీ చేసిన ప్రతి అభ్యర్థి సుమారుగా రూ. 10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు అనధికారికంగా ఖర్చు చేశారు. ఒక్కో ఓటుకు రూ. వెయ్యి నుంచి ఐదు వేల వరకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్నికల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఓడిన అభ్యర్థులు తల పట్టుకుంటున్నారు. గెలిచిన అభ్యర్థులు సహితం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తల పట్టుకుంటున్న వైనం. గెలిచిన అభ్యర్థుల్లో కొంత మందికి చైర్మన్ పీఠం అధిష్టించిన అభ్యర్థి ఎంతో కొంత ముట్ట చెప్పొచ్చని పట్టణ ప్రజలు గుస గుస లాడుతున్నారు. చైర్మన్ ఇచ్చిన డబ్బులతో ఓడిన అభ్యర్థులు ఎంతో కొంత ఉపసమనం కలుగొచ్చు. గెలిచిన, ఓడిన అభ్యర్థులకు అప్పులు ఇచ్చిన ఆసాములు డబ్బులు ఎలా వసూలు చేసుకోవాలో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఘనంగా త్రివేణి టాలెంట్ స్కూల్ ఫన్ ఫెస్ట్ వేడుకలు




**అల్వాల్, ఫిబ్రవరి 19 (నినాదం):** త్రివేణి టాలెంట్ స్కూల్ అల్వాల్ ఫన్ ఫెస్ట్ వేడుకలు పివిఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వంగపురపు శ్రీనాథ చారి .ఆయన మాట్లాడుతూ త్రివేణి టాలెంట్ స్కూల్, ఎండి వీరేంద్ర చౌదరి సౌజన్యంతో స్థానిక సుబ్బారావు, వెంకట్రావు ,సుధా మేడం వారి కృషి వలన ముందుకు సాగుతున్నదని తెలియపరిచారు. చిన్నారుల చేసిన ఆపరేషన్ సింధూర్ విన్యాసము ప్రేక్షకులను అలరించారు.

## అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా ఆరోగ్య లక్ష్మీ కమిటీలు

### ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిని



**కోదాడ, ఫిబ్రవరి 19(నినాదం):** అనంతగిరి మండలం కొత్త గోల్ తండా లో 1వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో నూతన ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ భానోత్ వేణు చైర్మన్ గా,11 మంది సభ్యులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిని మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సర్పంచులకు కీలక బాధ్యతలను అప్పగించిందని అన్నారు. ప్రభుత్వం నుంచి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న సరకులు ప్రతినెలా వచ్చేలా సర్పంచ్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీ పర్యవేక్షించడంతోపాటు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తారన్నారు. సర్పంచ్ వేణు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సరుకులు నాణ్యమైనవి అందజేయాలని,బాలింతలకు సరి అయిన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం సర్పంచ్,సూపర్వైజర్,కార్యదర్శి తోపాటు నూతన కమిటీనీ అంగన్వాడి టీచర్ గంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానపాధ్యాయులు మోతీలాల్,ఉపాధ్యాయురాలు శ్రీదేవి,ఆశలు, బాలింతలు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో నల్లబెల్లి విద్యార్థిని ఉడుత నమృత ప్రతిభ




**నల్లబెల్లి, ఫిబ్రవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జిల్లాస్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో నల్లబెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఉడుత నమృత ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి మొత్తం 44 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీ అత్యంత పోటీతో కూడినదిగా నిలిచింది.ఫిజికల్ సైన్స్ అంశాల్లో సూత్రాలు, సమస్యల పరిష్కారం, అన్వయ సామర్థ్యం, తార్కిక ఆలోచన వంటి అంశాలపై నిర్వహించిన ఈ పరీక్షలో ఉడుత నమృత తన ప్రతిభను చాటుకున్నారు. కఠినమైన ప్రశ్నలను సమర్థవంతంగా పరిష్కరించి జిల్లాస్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచారు. నాలుగవ స్థానం సాధించిన ఆమెకు కన్సోలేషన్ బహుమతి ప్రదానం చేశారు.విద్యార్థిని సాధించిన ఈ విజయంపై పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎ. వసంత హర్షం వ్యక్తం చేశారు. నమృత కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితమే ఈ విజయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ బృందం కూడా నమృతను ప్రత్యేకంగా అభినందించి, ఇతర విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థిని విజయంతో పాఠశాలలో ఆనంద వాతావరణం నెలకొంది.

## ఘనంగా చిన్నారుల తొలి పుట్టినరోజు వేడుకలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండైల్‌పల్లి గ్రామంలో చిన్నారుల తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మామిండ్ల సురేష్ కుమారులు రియాన్స్ రెడ్డి, లియాన్స్ రెడ్డి మొదటి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ వేడుకలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి హాజరయ్యారు. చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు. పిల్లలు సమాజానికి మేలుచేసే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలగని రామరావు, మామిండ్ల చిన్న మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు మామిండ్ల మోహన్ రెడ్డి, మోర్తాల రామరావు, మాజీ సొసైటీ డైరెక్టర్ కొనకటి వీరమల్లు, గోనె వీరస్వామి, కొనకటి లింగారెడ్డి, ఊరటి నరేష్, వక్కల తిరుపతి తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులనుఆశీర్వదించారు. ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 19 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మహారాష్ట్ర గర్వకారణుడు, హిందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించబడ్డాయి. హిందూ ధార్మిక సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సేన అధ్యక్షులు మార్తా మార్కండేయ యువసేన మండల అధ్యక్షులు తిమ్మాపురం శివ శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి మహారాజ్ జయంతి సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.స్ఫూర్తిదాయక నాయకుడు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ దేశ చరిత్రలో అపూర్వ స్థానాన్ని సంపాదించుకున్న మహానుభావుడని పేర్కొన్నారు. కేవలం 17 సంవత్సరాల వయస్సులోనే భవానీమాత ఆశీస్సులతో విదేశీ దురాక్రమణదారులపై ధైర్యసాహసాలతో పోరాడి హిందవ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడని కొనియాడారు. స్వరాజ్య స్థాపన, ధర్మ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే ఆయన జీవిత లక్ష్యమని వివరించారు.ప్రస్తుతం యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలోని ప్రతి భారతీయుడు శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రముఖుల పాల్గొనడంఈ కార్యక్రమంలో



బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ రంగాపురం సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు రుద్రగూడెం ఉపసర్పంచ్ ఈర్ల నాగరాజు పాల్గొన్నారు. హిందూ ధార్మిక సేన సభ్యులు, స్థానిక ప్రజలు, యువత భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జయంతి సందర్భంగా దేశభక్తి నినాదాలు, శివాజీ మహారాజ్ జైకారాలతో మండల కేంద్రం మార్మోగింది.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దమ్మని శ్రావణ్ కుమార్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల 132 డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీలో, సుచిత్ర కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్ పై గల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దమ్మని శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అందించిన పరిపాలన ఎంతో పారదర్శకంగా ఉండేదని నేటి పాలకులందరూ శివాజీ ని ఆదర్శంగా తీసుకొని తమ తమ పదవులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ కుమార్, ఆనంద్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘ



అధ్యక్షులు బివి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ ఉమాపతిరావు, ఉపాధ్యక్షులు బి సతీష్ కుమార్, ఎం కోటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్‌కు నివాళులర్పించిన కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా బిజెపి నేత గజోరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పలు ప్రాంతాలలో ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం, దేవేందర్ నగర్, హెచ్. ఎ .ఎల్ కాలనీ ప్రాంతాలలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ధైర్య సాహసాలు, దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ వొకేషనల్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

**నర్సంపేట, ఫిబ్రవరి 19 (నినాదం) :** నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ వొకేషనల్ కళాశాలలో గురువారం ఘనంగా " ఫేర్వెల్ " డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత విలువైన కీలకమైన దశ అని అన్నారు. ఈ సమయంలో నేర్చుకున్న విలువలు సాధించిన జ్ఞానం భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని తెలిపారు. కష్టపడి చదవడం , క్రమశిక్షణతో జీవించడం , గురువుల పట్ల గౌరవం కలిగి ఉండడం ప్రతి విద్యార్థి జీవితాన్ని విజయవంతం చేస్తాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యాన్ని పెట్టుకొని చదివినట్లయితే ఆ లక్ష్యాన్ని చేధించవచ్చున్నారు విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సన్మార్గంలో పయనించి సమాజానికి ఆదర్శంగా నిలిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి సరళ




, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజ్మీర సూరయ్య , లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, లయన్ ప్రవీణ్ , నునావత్ రమేష్ , బాదావత్ దేవ్ సింగ్ , దొంతరబోయిన నగేష్ , బోడ వెంకన్న, బి హరి భూషణ్ ఓరుగంటి సందీప్ , ఓరుగంటి శ్వేత, జాటోత్ సునీత, శీలం షారోన్, శాతరాసి కుమార్, రేణుక , విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో.. అటవీ గ్రామాల విద్యార్థినులు

- ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

**మహదేవపూర్ ఫిబ్రవరి 19, (నినాదం):** రాష్ట్ర సీఎం కప్ కబడ్డీ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల అటవీ ప్రాంతమైన పలిమెల మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన విద్యార్థినిలు ఎంపిక కావటం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలలో జన్మించిన పెద్ది భవాని, గావిడి సుషిత, సోమనపల్లి సురేంద్ర లకు గ్రామ సర్పంచ్ లంగారి రాజు అభినందించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మారుమూల అటవీ గ్రామాలలో జన్మించిన వీరు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆశా భావం




వ్యక్తం చేశారు. చేశారు. డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న వీరు నారాయణపేటలో ఈనెల 20 నుండి 23 వరకు జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొంటారని వారు వివరించారు. విద్యార్థులు క్రీడల్లో ఎదగడానికి ప్రోత్సహించిన ఇన్చార్జి పిఈటి శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించి ముందుకు సాగాలని వారికి ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి తమ సిద్ధంగా ఉన్నాను అని సర్పంచ్ పేర్కొన్నారు.

## మోటార్ వెహికల్స్ ఓనర్స్, డ్రైవర్లకు అవగాహన




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నినాదం) :** రాజేంద్రనగర్ ఏసిపి ఆఫీసులో మోటార్ వెహికల్స్ ఓనర్స్ డ్రైవర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం నార్సింగి ఏసిపి రమణ గౌడ్ సదస్సులో మాట్లాడుతూ టిప్పర్ వెహికల్స్ ఓనర్స్ కు టిప్పర్ డ్రైవర్ లకు డ్రైవింగ్ లైసెన్స్, టిప్పర్ వాహానానికి =జ, ఇన్స రెన్స్ కలిగి ఉండాలి. టిప్పర్ వెహికల్స్ ఏవైతే రోడ్డు మీద వెళ్తున్నాయో వాటిని సరైన విధంగా నడపాలని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని తెలిపినారు. వెహికల్స్ ఏవైతే వేస్ట్ మెటీరియల్స్ ని రోడ్డు మీద పడేస్తున్నారు, అట్టి వెహికల్స్ ని సీజ్ చేస్తామని చెప్పి తెలిపినారు భవన నిర్మాణ విభాగంలో పనిచేస్తున్నటువంటి టిప్పర్ వెహికల్స్ వాటి యొక్క చెత్తచెదరం వ్యర్థములను రోడ్డు మీద పడి వేయకుండా జి.హెచ్.ఎం.సి అలాట్ చేసినటువంటి ప్లేస్ గౌలిదొడ్డిలో మాత్రమే వేయాలని వారికి సూచించారు . ఈ కార్యక్రమంలో జి.వి. రమణ గౌడ్ ఏ.సి.పి. నార్సింగి , కృష్ణమోహన్ రెడ్డి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, జి. హరిక్రిష్ణ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింగి, యం. బాల్ రాజ్, గణేష్ పటేల్ నార్సింగి డిఇ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం):** జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ వారు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్న పలు ద్విచక్ర వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం నంబర్ ప్లేట్లు లేకుండా లేదా తప్పుడు నంబర్ ప్లేట్లతో వాహనాలు నడపడం చట్టవిరుద్ధం అని జీడిమెట్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వి నరసింహారావు, ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సూచించారు. వాహనదారులకు సరైన నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని, నిబంధనలు పాటించాలని సూచనలు చేశారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల నేరాలు, ప్రమాదాల సందర్భాలలో వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. అందువల్ల ప్రతి వాహనదారుడు మోటార్ వాహనాల చట్టం ప్రకారం హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు ( హెచ్ ఎస్ ఆర్ పి ) తప్పనిసరిగా అమర్చుకోవాలన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు చట్టాలను గౌరవించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ వి నరసింహారావు విజ్ఞప్తి చేయడమైనది.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**మహాదేవపూర్ ఫిబ్రవరి 19, (నినాదం);** సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, పిడి గురుసింగ పూర్ణిమలు తెలిపారు. ఈనెల 20 నుండి 23 తారీకు వరకు రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని ఆమె వివరించారు. ఖో ఖో, హ్యాండ్ బాల్, వాలీబాల్, పోటీలలో పాల్గొనే విద్యార్థులు పెద్ద స్నేహ, అరుషియా, మధులత, పవిత్ర, శిరీష, అనిత లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత, మధు, సుధారాణి, సరితదేవి, ఒలి పాషా, అనూష, తో పాటు క్రీడాకారులు అభిమానులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026


వాతావరణ మార్పులతో

## వరి పంటకి అగ్గి తెగులు

**-పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (నినాదం);**
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు అదేవిధంగా బీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారులు మండలంలోని పంట పొలాలను పరిశీలించడం జరిగింది ఇందులో ప్రధానంగా రబీ కాలం వరి పంటలను పరిశీలించడం జరిగింది. వరి అగ్గి తెగులు విపరీతంగా ఆశించినట్లు గుర్తించారు అలాగే ఇతర వరి పొలాల కి ఆశించే అవకాశం ఉన్నటు సూచించారు.వాతావరణం లో ఉష్ణోగ్రత్తలు రాత్రి తక్కువ పగలు వేడి గా ఉండడం వలన ఈ తెగులు ఉధృతం గా వ్యాపిస్తుంది కావున తగిన నివారణ చర్యలు చేపట్టాలి అని సూచించారు ముఖ్యం గా అగ్గి తెగులు నివారణ కి గలీలియో సెన్సా వంటి శీలింద్ర నశిని ల ను 15 రోజుల వ్యవది లో 2 సార్లు పిచికారీ చేయాలి, నత్రజని ఎరువులు ఎక్కువ గా వయరాదు, తెగులు తట్టుకునే రకాలు పండించాలి, విత్తన శుద్ది కచ్చితంగా చేయాలి అని సూచించారు ఈ కార్యక్రమం లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోదనా శాస్త్రవెత్తలు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ రాములు, డాక్టర్ గోన్య నాయక్, డాక్టర్ మధు డాక్టర్ భార్గవి, డాక్టర్ పద్మజ, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పద్మ , వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## వంగర గురుకుల పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్

**-ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం):**
ఫిబ్రవరి 28న జరగనున్న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని రెసిడెన్షియల్ బాలికల గురుకుల విద్యాలయంలో సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్షలో పదవ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన మొదటి పది మంది విద్యార్థులకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా, ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మండల టాపర్ మన విద్యాలయం నుంచే రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సైన్స్ ప్రతిభను ప్రోత్సహిస్తున్న మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులను ఆమె అభినందించారు. అనంతరం ప్రతిభ చూపిన ఎం.చరణి, బి.స్వప్నిక, డి.అభిజ్ఞ, జి.అక్షయ, ఎం.రాజలక్ష్మి, బి.అలేఖ్య, ఎం.వైష్ణవి, టి.బిందుశ్రీ, జి.సాయి శ్రీ, ఎస్.సాయి హర్షలను ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్లాస్మెంట్ సతీమనులిద్దరు చైర్ పర్సన్లే



**చేవెళ్ల ఫిబ్రవరి 19 (నినాదం ):-**
చేవెళ్ల చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, మొయినాబాద్ చైర్ పర్సన్ షాబాద్ సోనియాదర్శన్ ల భర్తలు మొయినాబాద్ ఎంఆర్సీ స్కూల్ లో ఒక చోట చదువుకున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్లాస్మెంట్లిద్దరికి అదృష్టం వారించి వారి సతీమనులు చైర్ పర్సన్లు అయ్యారు. చదువున్న రోజుల్లో స్నేహితులుగా ఉన్న దేవర వెంకట్ రెడ్డి, షాబాద్ దర్శన్ లు రాజకీయాల్లో ప్రజలకు సేవలందిస్తున్నారు. ఒకేసారి ఇద్దరం చైర్ పర్సన్ హోదాలో ఉండటం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. చేవెళ్లలో గురువారం చేవెళ్ల, మొయినాబాద్ చైర్ పర్సన్లను, 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజాఆగిరెడ్డిలను చేవెళ్ల వాస్తవ్యులు శాలువలతో సన్మానించారు.

## సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**కాగజ్ నగర్ ఫిబ్రవరి 19 నినాదం:**
కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియాలోని సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో గురువారం సాయంత్రం మంచిర్యాల ఏసీబీ డి.ఎస్.పి మధు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. సహాయ కార్మిక శాఖ అధికారి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రికార్డులు , కంప్యూటర్ లో వివరాలను సేకరించారు. రాత్రి 9 గంటలకు సైతం తనిఖీలు కొనసాగాయి. అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది

## బంగారు నల్లపూసల గొలుసు దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**-నిందితుల నుండి 17.5 గ్రాములు బంగారు నల్లపూసల గొలుసు ఒక కారు స్వాధీనం**

**-ఆభరణం విలువ రూ 2,45,000**

**మీడియా ముందు వెల్లడించిన నల్గొండ డి.ఎస్.పి కె శివరాంరెడ్డి**



**మునుగోడు, ఫిబ్రవరి 19 (నినాదం):**
మునుగోడు మండల కేంద్రంలోని, పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఇరిగి రవి ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి నల్గొండ డిఎస్పి కె శివరామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, నల్గొండ జిల్లా మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్ 25/2026 యు/ఎస్ 304(2) బి ఎం ఎస్ కేసులో బంగారు నల్లపూసల గొలుసు దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను మునుగోడు పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగిలించిన ఆభరణం మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నల్గొండ డి.ఎస్.పి కె శివరామిరెడ్డి తెలిపారు. సంఘటన వివరాల ప్రకారం, తేదీ15.2.2026 ఆదివారం నాడు నల్గొండ జిల్లా, మునుగోడు మండలం. పలివెల గ్రామ శివారులోని వెంకటరమణ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న చింత చెట్టుకు ఒంటరిగా చింతపండు మెదలో ఉన్న బంగారు నల్లపూసల గొలుసును ఇద్దరు వ్యక్తులు దొంగిలించి పరారయ్యారు. ఈ సంఘటనపై మునుగోడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించాగా! తేదీ 19.2.2026 ఉదయం సుమారు 11 గంటల సమయంలో మునుగోడు శివారులోని కార్తికేయ కాటన్ మిల్ వద్ద వానం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టిఎస్ జీరో సెవెన్ జి ఎఫ్ 1819 నంబర్ గల టాటా టైగో కారు లో అనుమానస్పందంగా పయనిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు ఆపి విచారించగా! (1. మాద నరేందర్ గౌడ్ వయసు (23) జైపూరి కాలనీ నాగోల్, హైదరాబాద్ (2. వల్లేపు సాయికుమార్ వయసు (29) జై పూర్ కాలనీ, నాగోల్ హైదరాబాద్ అని తెలిపారు. వీరు గతంలో మాదా నరేందర్ గౌడ్ పై ఎల్ బి నగర్ మరియు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో, వల్లేపు సాయి కుమార్ పై నాగోల్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసు నమోదై జైలుకు వెళ్లినట్టు వెల్లడించారు. ఈ ఇద్దరు మద్యపానం మరియు ఇతర వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో హైదరాబాద్ నుండి కారులో వచ్చి ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ శివరామరెడ్డి తెలిపారు. గురువారం రోజున మరోసారి ఇలాంటి నేరానికి పాల్పడేందుకు వచ్చిన సమయంలో అరెస్టు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి పర్యవేక్షణలో, చండూర్ సర్కిల్ సీఐ కె ఆదిరెడ్డి ఆధ్వర్యంలో, మునుగోడు ఎస్సై ఇరిగి రవి, కానిస్టేబుల్స్ పట్ల నరసింహ, కావలి నరసింహ, బాలాజీ, హరితేజ మరియు సిబ్బంది చాకచక్యంగా పనిచేసి నిందితులను పట్టుకున్నారు. ఈ నేరస్తులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం ప్రజాభిప్రాయ సేకరణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నినాదం ):**
మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం భూ సేకరణకు సంబంధించి ప్రజాభిప్రాయం సేకరణ కార్యక్రమం రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడ జాగిర్, అత్తాపూర్, హైదర్‌గూడ ప్రాంతాల్లో నిర్వహించారు. మూసి రివర్ తీర ప్రాంత అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా గాంధీ సరోవర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైన భూసేకరణపై స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, తహసీల్దార్ రాములు, గండిపేట్ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రాజెక్టు వివరాలను ప్రజలకు వివరించారు. బాధితుల తరఫున టిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ నిజంగా మూసి రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయాలనుకుంటే మురికిని శుద్ధి చేయండి. దానిలో డ్రైనేజీ ఎక్కడి నుంచి కలుస్తుందో దాని ఆపండి కానీ మా ఫ్లాట్ ఓనర్స్ గాని ల్యాండ్ ఓనర్స్ గాని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. డిపిఆర్ లేకుండా ల్యాండ్ తీసుకొని ఏం చేస్తారు వారి దగ్గర డిపిఆర్ ఏ ప్లాన్ లేకుండా ఏం డెవలప్మెంట్ చేస్తారని అన్నారు. ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని, చట్టప్రకారం పరిహారం అందజేస్తామని తెలిపారు. స్థానికులు తమ సందేహాలు, అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రాంతీయంగా మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు పేర్కొన్నారు.



## 21లోపు సర్పంచ్ అర్జున్ రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19.( నినాదం):**
నిర్మల్ జిల్లా బోరిగాం సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ (అర్జున్) రెడ్డిని ఈ నెల 21వ తేదీలోపు అరెస్ట్ చేయకుంటే, అంబేద్కర్ సంఘం మరియు ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నేతలు హెచ్చరించారు. ఆదివాసీ మహిళపై దాడి చేసిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జాన్ సత్య అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ మండిపడ్డారు. లక్ష్మణ్‌చాందకు చెందిన అర్జున్ రెడ్డిపై ఇప్పటికే లక్ష్మణ్‌చాంద పోలీస్ స్టేషన్‌లో ఖీ×= చీశీ.182/2025 కింద బీఎన్ఎస్ మరియు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వంటి కఠినమైన సెక్షన్లతో కేసు నమోదైంది. అయినప్పటికీ, హైకోర్టులో కేసు ఉందన్న సాకుతో పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు పంపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, కేసును నీరుగారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో పాటు, నిర్మల్ డీఎస్పీ కార్యాలయంపై దాడి చేసి నిందితుడిని తప్పించేందుకు ప్రయత్నించిన ఘటనపై కూడా నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఖీ×= చీశీ.29/2026 కింద అదనపు కేసులు నమోదయ్యాయి. ఇన్ని తీవ్రమైన నేరాలకు పాల్పడిన వ్యక్తిని ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం వల్ల పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు నెలకొంటున్నాయని గోడం గణేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తక్షణమే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## పంజాగుట్ట చట్నీస్ మెట్ల వ్యవహారం

**హైడ్రా జోక్యంతో పరిష్కారం**

**హైదరాబాద్,ఫిబ్రవరి19 (నినాదం ):** హైదరాబాద్‌లోని చట్నీస్ పంజాగుట్ట బ్రాంచ్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న వివాదానికి హైడ్రా అధికారులు తెరదించారు. చట్నీస్ హోటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మూసివేసిన మెట్ల మార్గాన్ని హైడ్రా అధికారులు గురువారం తెరిపించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యపై హైడ్రా తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. పంజాగుట్టలోని చట్నీస్ హోటల్ నిర్వాహకులు భవనంలోని పై అంతస్తులకు వెళ్లే మెట్ల మార్గాన్ని నిబంధనలకు విరుద్ధంగా మూసివేసి అడ్డంకులు సృష్టించారని బాధితులు ఆరోపించారు. ముఖ్యంగా కరోనా లాక్‌డౌన్ సమయం నుంచి పైఅంతస్తుల్లోని ఇతర యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకున్నారని తెలిపారు. గత పదేళ్లుగా భవనంలోని ఇతర యజమానులు తమ వ్యాపారాలకు, రాకపోకలకు ఆటంకం కలుగుతోందని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. అయితే ఈ సమస్యపై బాధితులు ఇటీవల హైడ్రా అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా బృందం ఇవాళ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వెంటనే ఆ మెట్ల మార్గాన్ని తెరిపించారు. హైడ్రా రాకతో తమ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయిందంటూ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## జోగిపేట బస్టాండ్‌లో భారీ చోరీ

**సంగారెడ్డి,ఫిబ్రవరి19 (నినాదం ):** సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే భారీ చోరీ జరిగింది. ఓ శుభకార్యానికి వెళ్తున్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు.. ఆమె బ్యాగులోని 16 తులాల బంగారాన్ని అత్యంత చాకచక్యంగా అపహరించారు. అల్లాదుర్గానికి చెందిన చెగురి లక్ష్మి అనే వృద్ధురాలు.. హైదరాబాద్‌లోని తన మేనకోడలి కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు బయలుదేరింది. క్రమంలో అల్లాదుర్గం నుంచి జోగిపేట బస్టాండ్‌కు చేరుకున్న ఆమె.. అక్కడ దిగి, తన బంధువుతో కలిసి హైదరాబాద్ వెళ్లే మరో బస్సు ఎక్కేందుకు సిద్ధమైంది. అయితే బస్సు ఎక్కుతున్న సమయంలో ప్రయాణికుల రద్దీని అదునుగా చేసుకున్న గుర్తు తెలియని దుండగుడు.. ఆమె వద్ద ఉన్న బ్యాగు నుంచి 16 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యాడు. ఈ భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బంగారం పోయిందని గుర్తించిన బాధితురాలు.. కన్నీరుమున్నీరుగా విలపిస్తూ జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికల ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా విలువైన వస్తువులు తీసుకెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిందితుడినుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.



## బాలికపై అత్యాచారం

**నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఒకరు మేజర్**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (నినాదం ):** రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుప్పాల గూడలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక గత 15 రోజుల క్రితం చార్మినార్ వెళ్లడంతో అక్కడ కొందరితో పరిచయం ఏర్పడింది.పుప్పాల గూడ లో అమ్మమ్మ దగ్గర ఉంటు ఎనిమిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలిక 16న ఉదయం స్కూలుకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అన్ని ప్రాంతాలు వెతికిన ఆచూకీ కనిపించకపోవడంతో 17న ఉదయం నార్సింగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిస్‌జ ఫుటేజ్ ఆధారంగా ఆచూకీ కనిపెట్టి అత్యాచారం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. పోలీసుల వివరాల ప్రకారం 16 న చార్మినార్ వెళ్లడంతో అక్కడి నుంచి చెంగిచెర్లకు తీసుకెళ్లి ఓ గదిలో బంధించి ఆ మైనర్ బాలికకు మద్యం తాగించి ముగ్గురు అత్యాచారం చేశారని నిర్ధారించారు. ముగ్గురిలో ఇద్దరు మైనర్లు ఒకరు మేజర్ ఇమ్రాన్, ఇద్దరిని అరెస్టు చేసి ఒకర్ని చించలగూడ జైలుకు, మైనర్ జోన్ కు తరలించామని మరొక మైనర్ పరార్ లో ఉన్నారని ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలియజేశారు.

## ప్రజాతీర్పును కాలరాస్తున్న కాంగ్రెస్


**-పోస్టింగ్‌ల కోసం పోలీసుల తొత్తు వ్యవహారాలు**

**-క్యాతన్‌పల్లిలో బలమున్నా మంత్రి వివేక్ దుర్మార్గం**

**-వచ్చేది బిఆరఎస్ ప్రభుత్వమే..అప్పుడ చూపిస్తాం**

**-మీడియాతో హరీష్ రావు వ్యాఖ్య..**

**-జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి19 (నినాదం ):** ప్రజలిచ్చిన తీర్పును గౌరవించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందని బిఆరఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న పోలీసుల అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆరఎస్ ప్రభుత్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆరఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ను గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆరఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుండా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు. అధికారులు, పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తుండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆరఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆరఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమన్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ లో బీఆరఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆరఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే ప్రయత్నం చేశారని, అందులో దళిత మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో తమ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా ఎన్నికను అడ్డుకునే ప్రయత్నం చేశారని, అన్నారు. బీఆరఎస్ అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ ఉన్నా గాని తాము అరాచకానికి పాల్పడలేదని వెల్లడించారు. బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆరఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆరఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆరఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి ఇన్సిడెంట్‌పై గవర్నర్ రిపోర్ట్ తెప్పించుకోవాలని హరీశ్ రావు కోరారు. 'వినాశకాలే విపరీత బుద్ధి.. పోలీసులూ తస్మాత్ జాగ్రత్త' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు వార్నింగ్ ఇచ్చారు. కాగా, జైల్లో ఉన్న బాల్కసుమన్‌ను హరీశ్ రావుతో పాటు ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ మంత్రి రామన్న పరామర్శించారు.